**మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షుడితో ప్రధాన మంత్రి సమావేశం (మార్చి 11, 2025)**

మార్చి 11, 2025

స్టేట్ హౌస్ వద్ద మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ ధరమ్‌బీర్ గోకుల్‌తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమావేశం అయ్యారు.

2. భారత్, మారిషస్ మధ్య ప్రత్యేక, సన్నిహిత ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేయడంపై ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా, వారు ఇరు దేశాల ఉమ్మడి చరిత్ర మరియు ప్రజల మధ్య ఉన్న బలమైన సంబంధాలను గుర్తుచేసుకున్నారు. మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు రెండోసారి ప్రధాన అతిథిగా హాజరు కావడం తనకు లభించిన గొప్ప గౌరవం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అధ్యక్షుడు గోకుల్, ఫస్ట్ లేడీ వృందా గోకుల్‌కు ప్రధాన మంత్రి OCI కార్డులను అందించారు. భారత ప్రభుత్వ సహకారంతో స్థాపించబడిన స్టేట్ హౌస్‌లోని ఆయుర్వేద ఉద్యానవనాన్ని కూడా ప్రధాన మంత్రి సందర్శించారు. ఆయుర్వేదంతో సహా సాంప్రదాయ ఔషధాల ప్రయోజనాలను ముందుకు తీసుకువెళ్లడంలో మారిషస్ భారతదేశానికి ఒక ముఖ్యమైన భాగస్వామి అని ప్రధానమంత్రి గుర్తించారు.

3. చర్చల తరువాత, అధ్యక్షుడు గోకుల్ ప్రధాన మంత్రి గౌరవార్థం విందును ఏర్పాటు చేసారు.

పోర్ట్ లూయిస్

మార్చి 11, 2025